## ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి


వినతి పత్రం ఇస్తున్న ఉద్యమకారులు

కేసముద్రం, మార్చి 28 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, డబుల్ బెట్ రూం ఇండ్లు నిర్మించాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జాగంటి కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేఖ్ ఖాధర్, దండు శ్రీనివాస్, చిట్యాల వీరన్న, మోడెం రవీందర్‌గౌడ్, దార్ల రామ్మూర్తి, శివ్వారపు శ్రీధర్, వేల్పుల రేవంత్, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, పరమేశ్వర్, అశోక్, ఇమామ్, వెంకట్ కన్నా పాల్గొన్నారు.

## రూ.కోటి విలువైన గంజాయి ధ్వంసం

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : జిల్లా వ్యాప్తంగా సీజ్ చేసిన రూ.కోటి విలువ గల 513 కేజీల గంజాయిని ధ్వంసం చేశారు. శుక్రవారం హనుమకొండ కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కుకన్, మాదక ద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో గంజాయిని దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరైన మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాపై సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, సీఐలు దేవేందర్, సర్వయ్య పాల్గొన్నారు.

## అధిక పన్నులతో ప్రజల ఇబ్బందులు
### మరిపెడలో మున్సిపల్ సిబ్బందితో వాగ్వాదం


అధికారులతో వాగ్వాదం చేస్తున్న బాధితులు

మరిపెడ, మార్చి 28 : పురపాలక సంఘం పరిధిలో నిర్ణయించిన వివిధ రకాల పన్నులు అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం పురపాల సంఘం పరిధిలో రైస్ మిల్లు సంబంధించిన పన్ను బాకాయి ఉండడంతో పురపాలక సిబ్బంది వెళ్లి పన్ను చెల్లించాలని, లేకుంటే మిల్లుకు తాళం వేస్తామని హెచ్చరించారు. దీంతో వారితో బాధితులు వాగ్వాదానికి దిగారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురిని సముదాయించారు. అధిక పన్నుల విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకపోయి పన్నులు తగ్గించేందుకు కృషి చేస్తామని తెలపడంతో బాధితులు బకాయిలు చెల్లించారు.

## ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టాలి

బయ్యారం/డోర్నకల్, మార్చి 28 : పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు భూక్యా పాండు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి వద్ద అనుమానాస్పదంగా మృతి చెందాడని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు జాటోత్ హత్తిరాం, రవిబాబు , దేవదాస్, జీవ ప్రకాశ్, డేవిడ్ యోహాన్, నోమేశ్, నవీన్, జాన్‌పాల్, సాలోమోన్, ఆనంద్ కుమార్, జీవన్, డానియేల్, మోషే, ప్రభాకర్, సత్యరాజ్, యోసేపు పాల్గొన్నారు. అలాగే, పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా డోర్నకల్‌లో పాస్టర్లు బైపాస్ రోడ్డు నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వులతో ప్రార్థనలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాస్టర్లు సామ్యేల్, అబ్రహం, కిరణ్, జయ రాజ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు


గంగారం, మార్చి 28 : మండల పరిధిలోని మడగూడెం (బీరబోయిన గుంపు) గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సొలం కృష్ణ భార్య సరిత ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం దిశదినకర్మకు తోటి ఉపాధ్యాయులు, స్నేహితులు హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సొలం కృష్ణను ఓదార్చి, రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల (సీఆర్‌టీ)బృందం చుంచ రంజిత్, ధనసరి సారయ్య, పురుషోత్తం, రామయ్య, సంపత్, విజయ్, రమేశ్, సుధాకర్, గిరిబాబు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
I **KOMPELLI NIHARIKA** (New Name) Resident of H.No: 3-142, Bayyaram (V &Mdl) Mahabubabad Dist-507211, Telangana. T.G. Have changed my name from **PAKHALA NIHARIKA D/o RAVI W/o KOMPELLI BHARATH,** to **KOMPELLI NIHARIKA** for all purposes.

**CHANGE OF NAME**
I, **MADDELA JAYAPRAKASH**, S/o. **MADDELA SHANKAR RAO**, Aged 45 years, , R/o. H.No. 2-8-14, GMR Amrit, Flat No. 101, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda Dist. My son name Changed from **MADDELA ROHAN** S/o **MADDELA JAYAPRAKASH** to **MADDELA THAMAN** S/o **MADDELA JAYAPRAKASH.** for all purposes.

**CHANGE OF NAME**
★I, **MANCHANA RANI** W/o **MANCHANA CHANDRAKANTH,**(OLD NAME) R/o H.no.8-9-174, OPP:Jubliee Society Apartments. Station Road Warangal, PolavariStreet, Warangal, Dist: Warangal Urban, Telangana : 506002, have changed my name as **MANCHANA SWARUPA RANI** W/O **MANCHANA CHANDRAKANTH** (NEW NAME) for all purposes.
NTW-17545

**PLOT FOR SALE**

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565


## పశువుల పాకగా పాఠశాల భవనం


జగ్యాతండాలోని పాఠశాల భవనంలో పశువులు

## అద్దె గదిలో అంగన్‌వాడీ కేంద్రం


కిరాయి ఇంట్లో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రం

నర్సింహులపేట, మార్చి 28 : ప్రభుత్వ పాఠశాల భవనాన్ని పశువుల పాకగా మార్చి అంగన్‌వాడీ కేంద్రాన్ని అద్దె గదిలో నిర్వహిస్తున్నారు. ఈ వైనం మండలంలోని పెద్దనాగారం స్టేజీ జీపీ జగ్యాతండా( ఒంటిగుడిసెతండా )లో నెలకొంది. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు లేక పోవడంతో 12 ఏళ్ల కిత్రం పాఠశాలను మూసేశారు. దీంతో ఆ పాఠశాల భవనం పశువులకు ఆవాసంగా మారింది.. కానీ, ఇక్కడి అంగన్‌వాడీ సెంటర్‌ను మాత్రం కిరాయి రూంలో నడిపిస్తున్నారు. మూసేసిన పాఠశాల భవనంలోనే అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయకపోవడంతో అది పశువుల దొడ్డిగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రూ.లక్షలు పెట్టి నిర్మించిన భవనాన్ని ఇప్పటికైనా అంగన్‌వాడీ సెంటర్‌కు కేటాయించాలని తండావాసులు కోరుతున్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

గూడూరు ,మార్చి 28 : భార్యభర్తల మధ్య గొడవలతో మనస్తాపం చెంది ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కోబల్‌తండాలో చోటుచేసుకుంది. తండాకు చెందిన బానోత్ హుసేన్(36) హైదరాబాద్‌లో ఆటో నడుపుకుంటూ కుటుంబంతో జీవిస్తున్నాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో హుసేన్ ఈ నెల 24న గూడూరులోని తన తండాకు వచ్చి పురుగుల మందు తాగాడు. వెంటనే బంధువులు, తండావాసులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. హుసేన్ తండ్రి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : పురుగుల మందు తాగిన ఓ వ్యక్తి చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. రూరల్ ఎస్సై దీపిక రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని సీత్లతండా పంచాయతీ శివారు వీర్యాతండాకు చెందిన బానోత్ రవి(40) కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. కుటుంబ అవసరాల కోసం ఓ వ్యక్తి వద్ద రూ.50 వేలు అప్పు తీసుకున్నాడు. అతడు తరచూ అడుగుతుండడంతో ఈ నెల 25న రవి పురుగుల మందు తాగాడు. దీంతో కుటుంబ సభ్యులు మొదటి ఏరియా దవాఖానలో చేర్పించి, అనంతరం ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స అందించారు. శుక్రవారం ఉదయం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బైండోవర్ ఉల్లంఘించిన ఒకరికి రిమాండ్

తొర్రూరు, మార్చి 28 : పెద్దవంగర మండలం ఎల్‌బీ తండాకు చెందిన జాటోత్ రాజు ఇటీవల గుడుంబా దాడుల్లో పోలీసులకు పట్టుబడ్డాడు. అతడిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా దాన్ని ఉల్లంఘించాడు. దీంతో శుక్రవారం బ్రిచ్ కేసులు నమోదు చేసి, పోలీసులు అతడిని ఖమ్మం జిల్లా జైలుకు రిమాండ్‌కు తరలించారు. ఎస్సైలు ఎం రవళీరెడ్డి , ఎం శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

కేసముద్రం, మార్చి 28 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా 4 రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న సాధారణ సెలవు, 30న ఉగాది, ఏప్రిల్ 1,2 తేదీల్లో రంజాన్ పండుగ సందర్భంగా సెలవు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 2న తిరిగి మార్కెట్‌లో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు ప్రారంభమవుతాయని, రైతులు గమనించాలని కోరారు.

## వే బ్రిడ్జి నిర్వాహకులకు నోటీసులు

కేసముద్రం, మార్చి 28 : వే బ్రిడ్జి ద్వారా రైతుల పంట ఉత్పత్తుల తూకం వేయవద్దని నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ఆదేశించారు. శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాపారులు మార్కెట్‌లో కాకుండా మిల్లుల వద్ద వే బ్రిడ్జి ద్వారా కొనుగోళ్లు చేయడం వల్ల రోడ్లపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యాపారులు మార్కెట్‌లోనే కొనుగోళ్లు చేయాలని సూచించారు. రైతులు తీసుకొచ్చి పంట ఉత్పత్తులకు వే బ్రిడ్జి నిర్వాహకులు తూకం వేయవద్దని సూచించారు. అనంతరం మార్కెట్ యార్డులో తిరుగుతూ రైతులతో మాట్లాడారు. కార్యదర్శి అమరలింగేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు, వ్యాపారులు పాల్గొన్నారు.

## చిల్లంచర్లలో వెటర్నరీ డాక్టర్‌ను నియమించాలి

మరిపెడ, మార్చి 28 : మండలంలోని చిల్లంచర్లలో వెటర్నరీ డాక్టర్‌ను వెంటనే నియమించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ బృందం పశువైద్యశాలను సందర్శించింది. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ గ్రామంలో పశు వైద్యాధికారి లేకపోవడం వల్ల గొర్రెలు, మేకలు తదితర పశువులకు వ్యాధులు వచ్చి, కాపరులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి వెటర్నరీ డాక్టర్‌ను నియమించాలని కోరారు. కార్యక్రమంలో చెన్నబోయిన వెంకన్న, రాంబాబు, పగిండ్ల శీను, సారంగం, సందు ఉప్పలయ్య, ధనుంజయ్, లక్కీ తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పన్నుపై వడ్డీ రాయితీ

డోర్నకల్, మార్చి 28 : డోర్నకల్ మున్సిపాలిటీ ప్రజలు ఈ నెల 31 లోపు ఇంటి పన్ను చెల్లిస్తే 90 శాతం వడ్డీ రాయితీ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలి


పరిసరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

గూడూరు, మార్చి28 : విద్యార్థులకు షెడ్యూల్డ్ ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. శుక్రవారం మండలంలోని దామరవంచ గ్రామంలోని గిరిజన బాలుర రెసిడెన్షియల్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం హాస్టల్, కాలేజీ పరిసరాలతోపాటు వంటగదిని పరిశీలించారు. అనంతరం సిబ్బంది, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ప్రిన్సిపాల్ హేమంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లిష్ తరగతులను సమాంతరంగా ఏర్పాటు చేసి, పాఠశాల పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. వేసవి సెలవులో టీచర్లకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. ఎన్నికల మ్యానిపెస్టోలో పెట్టిన విధంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో సామ మల్లారెడ్డి, మురళీకృష్ణ, సేక్ యాకూబ్, వెంకటేశ్వర్లు, నాగమల్లయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

నర్సింహులపేట, మార్చి 28 : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో శ్రీనివాసస్వామి ఉద్యోగ విరమణ సభకు శ్రీపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు పూర్ణచందర్, సంజీవ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ ఎన్నికైన తర్వాత మొదటి సారి రావడంతో శాలువా, పూలమాలతో సన్మానించారు. అలాగు, అంబేద్కర్ విగ్రహానికి శ్రీపాల్‌రెడ్డి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి గుండు లక్ష్మణ్, పులగం దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బద్రినారాయణ, మిర్యాల సతీశ్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,రామ్మోహన్‌రావు, జానకీసుమన, రాము, వెంకటయ్య, ఎల్లారెడ్డి, చంద్రమౌళి, నిరంజన్‌రెడ్డి, నగేశ్, మోహన్‌రెడ్డి, వీరేందర్, కరుణాకర్‌రెడ్డి, సాయిలు, వెంకన్న, రఘు, రాజు, జగన్ పాల్గొన్నారు.

## తొర్రూరు బస్టాండ్‌లో గంజాయి పట్టివేత
### 9.5 కిలోలు స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్


గంజాయిని పరిశీలిస్తున్న పోలీసులు

తొర్రూరు మార్చి 28 : ఇద్దరు వ్యక్తులు గంజాయి రవాణా చేస్తుండగా తొర్రూర్ బస్టాండులో పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన వికాస్ పీతంబార్ మోతె, నరేశ్ పాండురంగ ఒడిశా నుంచి 9.5 కేజీల ఎండు గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తున్నారు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో తొర్రూరు బస్టాండ్‌లో వీరు అనుమానాస్పదంగా కనిపించడంతో ప్రశ్నించారు. విచారణలో గంజాయి తరలిస్తున్నట్లు వారు అంగీకరించడంతో పంచనామా నిర్వహించి నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గంజాయి విలువ రూ.2.50లక్షలు ఉంటుందని ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## భూమి విలువ లక్షల్లో.. ఎల్ఆర్ఎస్ ఫీజు కోట్లలో

- రూ.12 లక్షల భూమికి 4.72 కోట్ల రుసుము
- అవాక్కయిన దరఖాస్తుదారుడు
- తొర్రూరు పట్టణంలో చోటుచేసుకున్న ఘటన


బాధితుడు ప్రదీప్‌రెడ్డి

తొర్రూరు, మార్చి 28: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ఫీజుల్లో అంతా అయోమయం నెలకొంది. రూ.12 లక్షల విలువైన(200 గజాలు) భూమికి రూ. 4,74,32000ల రుసుము చెల్లించాలని ఆన్‌లైన్లో చూపించడంతో దరఖాస్తుదారుడు అవాక్కయ్యాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారం రోడ్డులో సర్వే నంబర్ 92/బీ2 & 92/సీ గల 200 గజాల స్థలాన్ని కొన్నేళ్ల క్రితం అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి కొనుగోలు చేశాడు. దాని మార్కెట్ విలువ రూ.12 లక్షలు ఉన్నది. భూమిని రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేశాడు. అందులో ఎల్ఆర్ఎస్ ఫీజు ఏకంగా రూ. 4,74,32000 కట్టాలని చూపించింది. తన భూమి విలువ కన్నా వేల రెట్లు అధికంగా చూపించడంతో వెంటనే సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సంప్రదించాడు. కానీ అధికారులు సాంకేతిక లోపంగా పేర్కొన్నప్పటికీ, సమస్యకు పరిష్కారం చూపించలేకపోయారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెడుతున్నదని, మార్చి 31 గడువు తేదీ ముగిసేలోపు పోర్టల్‌లో పొరపాట్లను సరిచేయకపోతే ఎలా అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన

మరిపెడ, మార్చి 28 : వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం పరిధి హౌసింగ్ బోర్డ్ సీతారాంపురంలోని మస్జిద్–ఏ–రహమానియాలో ముస్లింలు శుక్రవారం శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ సదర్ సయ్యద్ సర్వర్, యాకుబ్ పాషా, బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ లతీఫ్ మాట్లాడుతూ వక్ఫ్ భూములను కార్పొరేట్‌కు కట్టబెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అఫ్సర్, అహ్మద్, బాసిత్ ఖాన్, జాకీర్ హుస్సేన్, అవేజ్, ఘని, అజ్జు, అమీర్ బాబా, నజీమ్, అంజద్ పాల్గొన్నారు.

## జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా కమల్ కుమార్, సుభాష్ వ్యవహరించారు. బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ప్రేమ్‌చందర్, జనరల్ సెక్రటరీగా జే సిద్ధార్థ, ట్రెజరర్‌గా డీ చిన్న మహేందర్, వైస్ ప్రెసిడెంట్‌గా కే సురేశ్, జాయింట్ సెక్రటరీగా వీ హరికృష్ణ, లైబ్రరీ సెక్రటరీగా దర్గయ్య, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ మున్నా, ఈసీ మెంబర్‌గా మౌనిక, సునీత, భాస్కర్ ఎన్నికయ్యారు.

## మానుకోటను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : మహబూబాబాద్‌ను గంజాయి, బెట్టింగ్, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని లంబాడా స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్ అన్నారు. శుక్రవారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. వెంకటేశ్, రమేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీకి నోటీసులు

గార్ల, మార్చి 28 : నేషనల్ ట్రైబల్ కమిషన్ నుంచి కలెక్టర్, ఎస్పీకి శుక్రవారం నోటీసులు వచ్చాయి. వివరాలకు వెళ్తే.. గార్ల మండలం, సీతంపేట గ్రామానికి చెందిన గుమ్మడి మహేశ్ ఐదు నెలలు క్రితం ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో పక్క ఇంట్లో ఉన్న గంధసిరి మంజుల, కృష్ణ దంపతులు అతి కిరాతంగా హత్యచేశారు. పోలీసులు వీరిని అరెస్టు చేశారు. కానీ, హత్యకు కారణమైన మిగతా దోషులను వదిలేశారు. దీంతో నేషనల్ ట్రైబల్ కమిషన్ సభ్యుడు జాటోత్ కిషన్ నాయక్ ఏప్రిల్ 8న ఢిల్లీలోని నేషనల్ ట్రైబల్ కమిషన్‌కు కలెక్టర్, ఎస్పీ హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు.

## పంటకు రక్షణగా 'పులి'



కేసముద్రం, మార్చి 28 : కోతుల బారి నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. మక్కజొన్న, వరి, పత్తి, వేరుశనగ ఇలా అనేక రకాల పంటలను కోతులు నాశనం చేస్తున్నాయి. దీంతో నిత్యం కాపాలా ఉండాల్సి వస్తోంది. దీంతో కొందరు రైతులు కొత్త ఐడియాలతో పంటలను కాపాడుకుంటున్నారు. పులి బొమ్మలు, కొండెంగ బొమ్మలు, ఫ్లెక్సీలను పంటల వద్ద ఏర్పాటు చేసుకుంటున్నారు. మండలంలోని కల్వలకు చెందిన రైతు మెండు శ్రీనివాస్‌రెడ్డి తన వరి చేనుకు కాపలాగా పులి బొమ్మను కుర్చీలో ఏర్పాటు చేశాడు. దీంతో కోతులు రావడం లేదని ఆయన తెలిపారు.

## లంబాడా జాతికి రేవంత్‌రెడ్డి ద్రోహం


మాట్లాడుతున్న గుగులోత్ భీమానాయక్

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : రాష్ట్రంలో లంబాడా జాతికి సీఎం రేవంత్‌రెడ్డి ద్రోహం చేస్తున్నాడని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారి అభివృద్ధికి పాటుపడకుండా అన్యాయం చేస్తోందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం లంబాడీలకు సముచిత స్థానం కల్పిస్తూ, అడగక ముందే మంత్రి పదవి ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి లంబాడీలపై కక్ష కట్టి మంత్రి ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా లంబాడీలు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## స్కావెంజర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నెల్లికుదురు, మార్చి 28 : ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతకై ప్రభుత్వం తాత్కాలిక పద్ధతిలో నియమించుకున్న స్కావెంజర్లకు 6 నెలల నుంచి వేతనాలు రావడం లేదని, తక్షణమే పెండింగ్ వేతనాలను చెల్లించాలని స్కావెంజర్ల సంఘం జిల్లా కన్వీనర్ ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్కావెంజర్లకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారనారు. పండుగ వేళ పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే వేతనాలు ఇవ్వకపోతే నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్కావేంజర్లు వెంకన్న, ఐలమ్మ, సీతమ్మ, ముత్తయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యపై సీఎం కపట ప్రేమ

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : ప్రభుత్వ విద్యారంగంపై సీఎం రేవంత్‌రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నాడని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించకుండా, సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థుల సంఖ్య, వారి నాణ్యతను పెంచడం ఎలా సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల ముందు విద్యారంగానికి 15 శాతం నిధులు ఇస్తామని చెప్పి కేవలం 7 శాతం మాత్రమే కేటాయించడం సరికాదన్నారు. శ్రీశైలం, ఉపేందర్, విష్ణువర్ధన్, లింగారెడ్డి, కార్తీక్ పాల్గొన్నారు.


తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి

## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

డోర్నకల్, మార్చి 28 : డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ధరణి సమస్యలు, సర్టిఫికెట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణవేణి, డీటీ వీరన్న, జూనియర్ అసిస్టెంట్ సంపత్ ఉన్నారు.

## రైతుల సమస్యలను పట్టించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : రైతులు పడుతున్న సమస్యలను అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పాయం చిన్న చంద్రన్న, వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా నల్లా చట్టాలను రద్దు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతూ కనీస మద్దతు ధరలు కల్పించడం లేదన్నారు. రద్దు చేస్తామని చెప్పి నల్లా చట్టాలను మళ్లీ ప్రవేశ పెట్టడానికి కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో దేవేందర్, వీరన్న, ఐలయ్య, లింగన్న, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి

మహబూబాబాద్ రూరల్, మార్చి 28 : రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టినట్లు జిల్లా మైనార్టీ శాఖ అధికారి శ్రీనివాస్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కు, జైన్, భౌద్ధ వర్గాల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



తొర్రూరులో నిరసన తెలుపుతున్న మహిళలు

## ప్రపంచ సుందరి పోటీలపై నిరసన

తొర్రూరు/దంతాపల్లి మార్చి 28 : ప్రపంచ సుందరి పోటీ కి వ్యతిరేకంగా పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏవో బాలకిషన్‌కు మెమొరాండం అందజేశారు. జిల్లా అధ్యక్షురాలు పగిడిపాల తిరుపతమ్మ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడం ద్వారా ఉద్యోగాలు వస్తాయని సీఎం చెప్పడం హాస్యాస్పదమన్నారు. పింఛన్లు, రోడ్లు తదితర మౌలిక సమస్యలను పరిష్కరించకుండా ఇలాంటి పోటీలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. ఉడ్గుల ఐలమ్మ, సుశీల దుబ్బాక, భూపతి లక్ష్మి, గోడిశాల కమలమ్మ, చంద్రకల, చెల్లుమల్ల పాల్గొన్నారు. అలాగే, దంతాలపల్లి తహసీల్దార్‌కు కూడా వినతిపత్రం సమర్పించారు. డివిజన్ సహాయ కార్యదర్శి ఉడ్గుల కనకమ్మ, ఐలమ్మ, సుశీల, లక్ష్మి, కమలమ్మ, అనూష, ఉమా, సరిత, విజయ పాల్గొన్నారు